సాక్షి

# మెట్రో రైళ్లపై బెట్టింగ్ ప్రకటనల తొలగింపు

సాక్షి, సిటీబ్యూరో: కొన్ని మెట్రో రైళ్లపై బెట్టిం గ్‌కు సంబంధించిన వాణిజ్య ప్రకటనలు ఉన్నట్లు తమ దృష్టికి రావడంతో వెంటనే వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు హైదరాబాద్ మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎల్‌అండ్‌టీ, సంబం ధిత అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీలను ఆదేశించి నట్లు పేర్కొన్నారు. దీంతో గురువారం రాత్రి మెట్రో రైళ్లపై ఉన్న బెట్టింగ్ వాణిజ ప్రకటన లను పూర్తిగా తీసివేసినట్లు చెప్పారు.

21/03/2025 | Hyderabad (Hyderabad) |
Page : 11
Source : https://epaper.sakshi.com/